ఇగ్నీషియన్ గ్రాంట్ రూ.50లక్షలు మంజూరు

విశాఖఎడ్యుకేషన్, మార్చి6(ప్రభన్యూస్)ః ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ ఆలోచనలను ఆవిష్కరణల దిశగా నడిపించడానికి ఉపయుక్తంగా ఇగ్నీషియన్ గ్రాండ్ రూ 50 లక్షల ను ఏడుగురు ఔత్సాహిక అంకుర సంస్థల నిర్వాహకులకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆ హబ్ అందించింది. బుధవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడు అంకుర సంస్థల నిహ్వాహకులకు దీనికి సంబంధించిన ఒప్పందపత్రాలను అందించారు. ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ ఆ హబ్, సిఈఓ రవి ఈశ్వరపు, ఏయూ ఐపిఆర్ వైర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్ పురుషోత్తం, వి. దివాకర్, భావన షా తదితరులు పాల్గొన్నారు.

ఏయూతో భూగర్భజలవనరులశాఖ ఏంవోయూ

విశాఖఎడ్యుకేషన్, మార్చి6(ప్రభన్యూస్)ః ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ గ్రౌండ్ వాటర్ వాటర్ ఆడిట్ విభాగం అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం ఉదయం ఏయూ పాలకమండలి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో రెండు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేసారు. అవగాహన ఒప్పందంలో భాగంగా భూగర్భజలశాఖసిబ్బందికి అవసరమైన శిక్షణ పరిశోధన ప్రాజెక్టుల నిర్వహణ, ఏయూ విద్యార్థులకు ప్రత్యక్ష నైపుణ్య శిక్షణ అందించడం తదితర అంశాలలో రెండు సంస్థలు కలిసి పనిచేస్తాయి. ఈసందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ నిత్యం సమాజంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యలను గుర్తించి పరిష్కారాలు చూపే బాధ్యతను ఏయూకు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఏపి గ్రౌండ్ వాటర్ అండ్ గ్రౌండ్ వాటర్ ఆడిట్ విభాగం డైరెక్టర్ జాన్ సత్యరాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్, ఏయూ జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె.ఎస్.ఎన్. రెడ్డి పాల్గొన్నారు.

ఉత్పత్తులు రవాణా

విశాఖఎడ్యుకేషన్, మార్చి27(ప్రభన్యూస్)ః పదిహేను వందల మంది విక్రేతలు ఉడాన్‌లో రూ ఒక కోటి కంటే ఎక్కువ విలువైన వ్యాపార లావాదేవీలను సాధించారని ఆఉడాన్ సహ వ్యవస్థాపకుడు సీఈఒ వైభవ్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక శక్తిని ఉపయోగించుకోవడం ద్వారా భారత్‌లోని చిన్న వ్యాపారాలను సాధికారపరచాలనే దాని ప్రధాన తత్వానికి ఉడాన్ కట్టుబడి ఉందిని, దేశం అంతటా విస్తరించి ఉన్న సూపర్ సమర్థవంతమైన సరఫరా గొలుసు నెట్‌వర్క్‌ను ప్రభావితం చేస్తూ కస్టమర్ సర్వీస్ ఎక్స లెన్స్ తో ఇది సాధ్యమవుతుందన్నారు.

నగరానికి ఇన్నోవేషన్ యాత్ర

విశాఖఎడ్యుకేషన్, మార్చి27(ప్రభన్యూస్)ః ఎనర్జీ మేనేజ్‌మెంట్, ఆటోమేషన్ యొక్క డిజిటల్ పరివర్తనలో గ్లోబల్ లీడర్ అయిన ష్నైడర్ ఎలక్ట్రిక్ దేశంలో కంపెనీ కార్యకలాపాల 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్‌లో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇన్నోవేషన్ యాత్రను ప్రారంభించింది. ఈ యాత్రలో ప్రధానమైనది కార్బన్ న్యూట్రల్ మొబైల్ ఇన్నోవేషన్ హబ్ ఆన్ వీల్స్ ఇందులో ష్నైడర్ ఎలక్ట్రిక్ యొక్క ఐఓటి అనుసంధానిత సొల్యూషన్‌లు కనెక్ట్ చేయబడిన ఉత్పత్తి సమర్పణలు, భారత దేశంలో కంపెనీ పరిణామం పురోగతికి తోడ్పడటంలో దానిపాత్ర ప్రదర్శిస్తున్నారు. ఇటీవల మొబైల్ ఇన్నోవేషన్ హబ్ ఉత్తర మధ్య పశ్చిమ దక్షిణ భారత దేశం లోని అనేక నగరాలను కవర్ చేసి వైజాగ్ కు చేరుకుంది. ఈ యాత్ర వైజాగ్‌లో 200 ప్లస్ కస్టమర్‌లు ఛానెల్ భాగస్వాములు ప్రభావశీలులను ఆకర్షించిందన్నారు. ఈ కార్బన్ న్యూట్రల్ యాత్ర ఆరు నెలల్లో భారతదేశంలో 60 ప్లస్ నగరాలకు ప్రయాణిస్తుంది.

ఆగ్నేయాషియా దేశాలకు స్కూట్ విమానాలు

విశాఖఎడ్యుకేషన్, మార్చి27(ప్రభన్యూస్)ః సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ఐఏ) యొక్క తక్కువ ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్ ఈ రోడు ఆరు ఆగ్నేయాసియా గమ్యస్థానాలను ఆవిష్కరించిందని ఆసంస్థమీడియా విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. స్కూట్ కొత్త ఎంబ్రేయర్ ఈ 190 ఈ 2 విమానాల సముదాయం ఈ గమ్యస్థానాలకు ప్రయాణిస్తుందన్నారు. వీటిలో మలేషియా థాయిలాండ్‌లో ఇప్పటికే ఉన్న హాట్ యాయ్ క్వాంటన్, క్రాబి మిరితో సహా కొత్త గమ్యస్థానాలు కో స్యామ్యూయ్, సిబు ఉన్నాయన్నారు.

రోడ్డు వెడల్పు తగ్గించండి

300 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.. ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, మార్చ్ 6 (ప్రభన్యూస్)ః గోపాలపట్నం లక్ష్మీ నగర్ మీదుగా రోడ్డు వెడల్పును తగ్గించాలని స్థానికులు జీవీఎంసీ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. గోపాలపట్నం ఎన్ఏడి ఎన్ఎస్‌టిఎల్ గోడను ఆనుకొని వంటిల్లు నుండి లక్ష్మినగర్, ఇందిరానగర్, కుమారి కళ్యాణమండపం వరకు గల రోడ్డు ను 80 అడుగులు గా విస్తరణలో రోడ్డు పక్కన వున్న నివాసితులుకు నోటీసులు ఇచ్చారని తెలిపారు. రోడ్డు విస్తరణ ఒకే సారి 80 అడుగులు గా విస్తరణ చేయడం వలన పేద మధ్య తరగతి కుటుంబాలు సుమారు 300 మందిప్రత్యక్షంగా మరో 400 మంది పరోక్షంగా రోడ్డున పడుతున్నారని తెలిపారు.ప్రధాన రోడ్డు లు కూడా 40 నుండి 100 అడుగులు గా విస్తరణ ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు 12 అడుగులుగా ఉన్న రోడ్డు ఒకే సారి 80అడుగులు గా చేస్తున్నందున నివాసాలు ఉంటున్న వారు రోడ్డున పడతారని తెలిపారు. రోడ్డును 40 అడుగులు గా విస్తరణ చేయాలని కోరుతూ స్థానికులు కలెక్టరు జీవీఎంసీ కమిషనర్‌లకు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు.

ముస్లింలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి

పూర్ణామార్కెట్, మార్చి6 (ప్రభన్యూస్)ః ఏపీలోని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల లోముస్లింలకు సీట్లు కేటాయించకుండా అన్యాయం చేస్తున్నాయని జనతా బజార్ యూనియన్ నేతలు ఆవేదన వ్యక్తంచేశారు. వన్ టౌన్‌లోని ఇందిర ప్రియదర్శిని స్టేడియం సమీపం లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ నేత ముస్లిం మత పెద్దలు అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ముస్లిం లకు సీట్లు కేటాయించకుండా, ముస్లింలను ఓటు బ్యాంకుగా చూ స్తూ వారిని చిన్న చూపు చూస్తున్నాయని విమర్శించారు. దక్షిణంలో అధిక సంఖ్యలో ముస్లింలు ఉన్నారని రాజకీయ పార్టీలు ముస్లింలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

మహిళా సాధికారతకు ఉన్నత విద్యే ప్రధానం

విశాఖఎడ్యుకేషన్, మార్చి6(ప్రభన్యూస్)ః మహిళా సాధికారత సాధించాలంటే మహిళలు అందరూ ఉన్నత విద్యలో రాణించాలని అప్పుడే ఆర్థికాభివృద్ధి సాధిస్తారని ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నర్సింహారావు అన్నారు. బుధవారం డాక్టర్ వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఉమెన్స్ స్టడీస్ సెంటర్‌లో జాతీయ వర్కుషాప్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ తోపాటు ఓఎస్‌డి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లీఫార్మ వైస్ చైర్ డాక్టర్ లీలారాణి, గైనాకాలజిస్ట్ ఎం.డి. డాక్టర్ సుధా పద్మశ్రీ , డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ డైరెక్టర్ ఆచార్య ఎ. పల్లవి, ఓఎస్‌డి ఆచార్య వి. కృష్ణమోహన్, ఏయూ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్, డాక్టర్ ఉషా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవం

అక్కయ్యపాలెం, మార్చి 6 (ప్రభన్యూస్)ః జీవీఎంసీ 55 వార్డు ధర్మనగర్‌లో బుధ వారం బిజెపి కార్యాలయన్నీ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు, పార్వతి, ఉత్తరని యోజకవర్గం కన్వీనర్ సురేష్ బాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటెంట్ సృష్టి అవసరాల కోసం

డాబాగార్డెన్స్, మార్చి 6 (ప్రభన్యూస్): ఇటీవలి అధ్యయనాలు భారతదేశంలో కంటెంట్‌సృష్టికర్తల సంఖ్య లో గణనీయమైన పెరుగుదలను సూచిస్తున్నాయి. అధిక కంటెంట్ తో సామాజికంగా ముంచెత్తుతోంది నేడు మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, తనకంటూ ఒక సముచిత స్థానాన్ని కనుగొనడం చాలా సవాలుగా మారింది.కంటెంట్‌సృష్టికర్తలు నిరంతరం ప్రత్యేకమైన, తాజా కంటెంట్‌ని సృష్టించాలి.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
ఎమ్‌విపి కాలనీ (బ్రాంచ్ (2500)
2-35-72, శ్రీ షిర్డి సాయి ఎన్‌క్లేవ్, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం. ఫోన్: 8331015615

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1). శ్రీ భవిశెట్టి రమేష్, తండ్రి: తాతా, డి.నెం. 50 121 29, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, ఎమ్‌విపి ప్యాలెస్, బివిస్ లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
(2). శ్రీమతి భవిశెట్టి నంతోషి కుమారి, భర్త: బి. రమేష్, డి.నెం. 44 35 24/4, నందగిరి నగర్, కృష్ణా గుడి ఎదురుగా, అక్కయ్యపాలెం, విశాఖపట్నం 530016.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్ (2500) నుండి శ్రీ భవిశెట్టి రమేష్, తండ్రి: తాతా మరియు శ్రీమతి భవిశెట్టి నంతోషి కుమారి, భర్త: బి. రమేష్ గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ ఖాతా నం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది. 29/01/2024 నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నం. 2500619001542	రూ. 11,59,000/- తేది: 30/04/2015	రూ. 11,58,301.28	8.95%
హౌసింగ్ లోన్ అకౌంట్ నం. 2500666000755	రూ. 18,00,000/- తేది: 30/04/2015	రూ. 17,65,017.00	6.00%
హౌసింగ్ లోన్ అకౌంట్ నం. 2500666000758	రూ. 2,97,000/- తేది: 24/02/2016	రూ. 2,56,763.00	6.00%
హౌసింగ్ లోన్ అకౌంట్ నం. 2500666000759	రూ. 6,70,000/- తేది: 24/02/2016	రూ. 1,45,129.00	6.00%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **నదరు ఋణాన్ని తేది 29.01.2024న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.33,25,210.28/- (అక్షరాల ముప్పై మూడు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల పది రూపాయలు మరియు ఇరవై ఎనిమిది పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే నదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. నదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్‌సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / ఆకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ద్వారకానగర్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, విశాఖపట్నం, అల్లీపురం ఎక్స్‌టెన్షన్ వార్డు, రేనువానిపాలెం గ్రామం 1/1సి భాగం, ఎలక్ట్రికల్ సర్వేను నెం. 112413ఎ2020 218136, ఫ్లాట్ నెం. 22, అసెస్‌మెంట్ నెం. 46500/3166, ఆర్.ఎస్.నెం. 2/1 భాగం, డోర్ నెం. 50-121-29/16 కలిగి మొత్తం **990** చ.గ.లేదా **827.768** చ.మీ.। స్థలంలో అవిభాజ్యపు అనిర్దేశపు 40 చ.గ.। లేదా 33.445 చ.మీ.। వాటాతో "ఎమ్‌విపి ప్యాలెస్", 3వ అంతస్తులో 1060 చ.అ.। ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం. 401. హద్దులు: తూర్పు: 40 అ.। వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెంలు. 24&23 లోని భాగం, పడమర: ఫ్లాట్ నెం. 17లోని భవాని అపార్ట్‌మెంట్స్, ఉత్తరం: ఫ్లాట్ నెం.21 లో స్టెర్లింగ్ టవర్స్ అపార్ట్‌మెంట్స్. 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401కు హద్దులు: తూర్పు: ప్రవేశం మరియు వరండా, దక్షిణం: సెట్ బ్యాక్ స్పేస్, పడమర: సెట్ బ్యాక్ స్పేస్, ఉత్తరం: ఫ్లాట్ నెం. 402. **టైటిల్ హోల్డర్: శ్రీ భవిశెట్టి రమేష్ మరియు శ్రీమతి భవిశెట్టి నంతోషి కుమారి.**

తేది: **30.01.2024**, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెలిపిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **21.03.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.
వేలం 21.03.2024న మ॥03.00గం॥ల నుండి సా॥5.00గం॥ల వరకు ఆన్‌లైన్ https://egold.auctiontiger.net నిర్వహించబడును.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
ఇండోర్	101042516114	రామిరెడ్డి మీషా	కేరోఫ్ నాని అమర్‌దీప్	ఫ్లాట్ నెం.204, బ్లాక్ డి, తుంగలం, సువర్ణ శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, పెదగంట్యాడ, ఆటోనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530012	31-05-2023	109,176.56

వేలం తేది : 21.03.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్